సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 01, మే 2024 పేజీలు - 8

# నల్గొండలో... త్రిముఖ 'పోరు'

## - కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్‌ల మధ్య ప్రధాన పోటీ

## - సభలు, సమావేశాలకు ప్రధాన పార్టీల విస్తృత సన్నాహాలు

## - పోలింగ్‌కు 12 రోజులే గడువు

## - నువ్వా... నేనా.. ? అంటూ ఎంపి అభ్యర్థుల ప్రచారం



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గంలో త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పక్షాలైన బీజేపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ నుండి బరిలో ఉండగా బీజేపి నుండి శానంపూడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోద రుడు కంచర్ల కృష్ణారెడ్డిలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సిట్టింగ్ స్థానమైన కాంగ్రెస్ ఈ సారికూడా గెలుపొందుతామనే లక్ష్యంతో ముందుకు వెళ్తుండగా బీజెపి కూడా ఏలాగైనా నల్గొండ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేస్తుకోవాలనే ధీమాతో కేంద్రమంత్రులు, జాతీయ నాయకులతో సభలు, రోడ్ షోలకుసన్నాహాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిన మాయమాటలకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించకపోయిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపో వడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధిని కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపిస్తారనే నమ్మకంతో ఆ పార్టీ నాయకత్వం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో పాటు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున నియోజ కవర్గంలో ప్రచారం కొనసాగిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఒక వైపు ఎండ వేడి... మరో వైపు ప్రచార వేడితో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి అవుతు న్నారు. నల్గొండ పార్లమెంట్ నుండి 3 ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 19 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. నల్గొండ లోక్‌సభ పరిధిలో మొత్తం 17 లక్షల 25వేల 465 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలు పెద్దగా కలిసిరావడం లేదు. జనసమీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరంగా మారిందని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఏదీ ఏమైనప్పటికీ నల్గొండ లోక్‌సభకు త్రిముఖ పోటీ నెలకొంది.

# యాదాద్రి కొండ పైన నూతన ప్రసాదాల టికెట్ల కౌంటర్ ఏర్పాటు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి కొండపైన శివాలయం చెంత అదనంగా మరో 4 నూతన ప్రసాదం టికెట్ కౌంటర్ లు,ఏర్పాటు చేసి, చలివేంద్రం పూజలు చేసి ప్రారంభించిన ఆలయ ఈఓ భాస్కర్ రావు,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నూతన ప్రసాదాల విక్రయ కౌంటర్‌లు మహిళలకు పురుషులకు వేరువేరుగా మంగళవారం రోజున ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అధికారులు ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దీన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొండపైన గల అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆవరణంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రసాదాల విక్రయ కౌంటర్ ను ఆలయ ఈవో భాస్కరరావు అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి కలిసి దీన్ని ప్రారంభించారు. అలాగే కొద్దిసేపు ఆలయ ఈవో భాస్కరరావు ప్రసాదాల టికెట్ కౌంటర్ లో కూర్చొని స్వయంగా స్వామి వారి ప్రసాదం టికెట్లను భక్తులకు ఇవ్వడం జరిగింది. కాసేపు ఆలయ ఈవో ప్రసాదాల నూతన ప్రసాద కౌంటర్ ను పర్యవేక్షించారు. అలాగే యాదాద్రి కొండపైన భక్తులు సౌకర్యార్థం హెడ్ ఆఫీస్ నందు చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో రామ్మోహన్ రావు, శ్రావణ్ కుమార్, సివిల్ అధికారులు దయాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కైరంకొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

## బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

బీబీనగర్,మేజర్,న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల్లో తనను భువనగిరి నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.మంగళవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితో కలిసి మండలంలోని పలు గ్రామాల లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నన్ను పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రతిపక్షంలో ఉండి పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు.గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యం కాని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలల్లో నెరవేర్చలేక ప్రజలను మోసం చేసిందన్నారు.మరోసారి ప్రజలు మోస పోవద్దని కాంగ్రెస్‌కు,బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కార్యకర్తలు సమన్వయంతో కృషి చేసి తన గెలుపుకు సహకరించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,నంద్యాల దయాకర్, కొల్పుల అమరేందర్, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,నాయకులు ఆకుల ప్రభాకర్, చెంగెల్ కిషన్‌రావు, కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, బీబీనగర్ పట్టణ కార్యదర్శి గోళి సంతోష్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్ పార్టీలోకి బారిగా చేరికలు

## - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్ పార్టీలోకి రోజు రోజుకు పెరుగుతున్న వలసల పర్వం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రావిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు సైనికుల పనిచేస్తామని అన్నారు. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రావిగూడెం తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రం అంజ య్య, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల స్వామి యాదవ్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉడత శ్రావణ్ కుమార్, రెడ్డి మల్ల వెంకటేష్, వరికుప్పాల వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ ఉడుత శ్రీశైలం, గుర్రం కృష్ణ, గుర్రం రాజు,గుర్రం లక్షమయ్య,గుర్రం వెంకటయ్య ఏంపల్ల శంకర్ లు ఉన్నారు. ఈ. కార్యక్రమంలో జక్కలివారిగూడెం తాజ మాజీ సర్పంచ్ శీను యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు

కోదాడ, మేజర్ న్యూస్ : వల్లాపురం, సిరిపురం గ్రామాలకు చెందిన 20 మందికి పైగా నాయకులు వట్టికూటి పాపయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువోలు చిట్టయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, వేలేటి వెంకటేశ్వరరెడ్డిలు పార్టీలో చేరుతున్న వారిని ఆహ్వానించారు. ఆదూరి సైదిరెడ్డి, గురవయ్య, వీరబాబు, నాగమణి, బాలకృష్ణ, వీరేంద్ర వర్మ పాల్గొన్నారు.



### నేడు తుంగతుర్తిలో జరుగు కాంగ్రెస్ పార్టీ

# కార్నర్ మీటింగ్, భారీ ర్యాలీని జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నేడు తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిగెలుపు కోసం నిర్వహించే కార్నర్ మీటింగ్ మరియు భారీ ర్యాలీని జయప్రదం చేయండి అని ఎమ్మెల్యే మందుల సామెల్ కార్యకర్తలను కోరినారు. మంగళవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. ఉదయం 9 గంటలకు తుంగ తుర్తి మండలంలోని మెయిన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ రాలి, కార్నర్ మీటింగ్‌కు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లాల సీనియర్ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుడిపాటి నరసన్న తిరుమల ప్రగడ కిషన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల ఉపాధ్యక్షుడు వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, మద్ది కృష్ణమూర్తి తిరుమలగిరి మండల అధ్యక్షుడు నరేష్ పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ శ్రీ కూర్మాచల సీతా రామచంద్రస్వామి వార్షిక

# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మోదుగుల .మల్లె పెల్లి గ్రామంలోని శ్రీ కూర్మాచల సీత రామచంద్రస్వామి  వార్షిక బ్రహ్మోత్సవా ఆహ్వాన పత్రిక శాసన సభ్యులు శాసన మండలి చైర్మన్ గుత్తా. సుఖేందర్ రెడ్డి  పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలకు శాసనమండలి చైర్మన్ గుత్తా .సుఖేందర్ రెడ్డి  నీ  ఆహ్వానించినట్లు తెలిపారు. ఇట్టి కార్య క్రమం లో మాజీ సర్పంచ్ మర్ల .ప్రేమలత వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు . మాజీ జెడ్పిటిసి .జంగిటి నర్సింహ, యుగంధర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అల్వాల.రమేష్,అజారుద్దీన్, శంకరా చారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. జాతర కార్యక్రమాలు భక్త బృందం, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ  కమిటీ సభ్యులు తెలిపారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

### చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్



చౌటుప్పల్, మేజర్ న్యూస్: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడిగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి  నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, భువనగిరి ఇంచార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో  చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించుకొని అభివృద్ధి కోసం బాటలు వేసుకుందాం అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదని, రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న కేసీఆర్‌ను ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. బీజేపీ కులం, మతం పేరుతో ఓట్లు అడుగుతున్నారని, మళ్ళీ వాళ్లకు ఓట్లు వేస్తే రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. దేశంలో సంక్షేమపాలన కొనసాగాలన్నా, ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. గత సార్వత్రిత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించిన కాంగ్రెస్ కార్యకర్తలే  ఎంపీ ఎన్నికలలో  సైనికులు వలె పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# సిపిఎం 10వ వార్డు కార్యదర్శిగా కలకుంట్ల శివ కుమార్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పది సిపిఎం 10 వ వార్డు కార్యదర్శిగా కలకుంట్ల శివకుమార్ ను పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన  ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి భువనగిరి నియోజకవర్గ ప్రజలను కాలుష్యం బారి నుండి కాపాడాలని పంటలు, ఆహార ధాన్యాలు, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు చేసి పోరాటాలు చేసి ప్రజా సమస్యలపై గలమెత్తిన వ్యక్తి ఎండి జహంగీర్ అని అన్నారు. ఈసారి ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రెస్ ను మతోన్మాద బిజెపిని ఏర్పాటు వాద బీఆర్ఎస్ ని ఓడించాలని ఒక్కసారి సిపిఎం పార్టీకి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

### భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

# క్యామ మల్లేష్‌ను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంటు నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును,వారు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని, మరల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంటు నియోజక వర్గ సభ్యుడు క్యామ మల్లేష్ కు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీని తప్పక గెలిపించాలని



కోరారు. బిఆర్ఎస్ పార్టీని కొంత మంది నాయకులు,కార్యకర్తలు స్వార్థానికి వెళ్లి, తల్లి లాంటి  పార్టీని మారుతున్నారని అలాంటివారు వెళ్లడం వలన బిఆర్ఎస్ పార్టీకి జరిగే నష్టమేమీ లేదని, ఉన్న కార్యకర్తలతోనే పార్టీని ముందుకు తీసుకువెళతామని, దీనితో మిగతా కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏది ఏమైనా తుంగతుర్తి గడ్డను విడిచేదే లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న న్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఎర్ర పహాడ్ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, చూడి లింగారెడ్డి, గాజుల తిరుమలరావు,వెంకన్న, వీరు యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### బూర నర్సయ్య గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా నని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు ఎర్రపహాడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, సమగ్రత కోసం ప్రధాని మోడీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. దేశానికి బిజెపి ఆవశ్యకత అవసరమని ఓటర్లను చైతన్య పరచాలని కోరారు. తనను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించినట్లయితే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి  కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్,మండల అధ్యక్షులు మద్ది సంజీవరెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బత్తిని లింగయ్య,జక్కుల ఉప్పలయ్య, మారగాని ముత్తయ్య పాల్గొన్నారు.

# గాయపడ్డ వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, బీఆర్ఎస్ నాయకులు కిలారి కృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటం వలన వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, పట్టణ అధికార ప్రతినిధి సురభి రాంబాబు, జింకల హరి ప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

## మే డే ఆవిష్కరణలు





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : మే డే సందర్భంగా పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు సూక్ష్మఆవిష్కరణలు చేశారు. పెన్సిపల్ మొనలపై పిడికిలి బిగించిన ఆకారం, రంపం ఆకారం, సుత్తి ఆకారాన్ని చెక్కారు. పలువురు ఆయనను అభినందించారు.

## బిజేపీ ఎంపీ అభ్యర్థి

## బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం

# ఇంటింటా ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి బిజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బూతు కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళ వారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించారు. భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దుబ్బ జెల్లయ్య,మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు ముచ్చపోతుల స్రవంతి,బూత్ కమిటీ కార్యదర్శి బొజ్జ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత

# బీజేపీతో సాధ్యం

## బీజేపీ ఓబీసీ మహిళ మోర్చా

## భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 40 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కిందని బీజేపీ ఓబీసీ మహిళ మోర్చా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి అన్నారు. యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆమె భువనగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. యాదగిరిగుట్ట లోని పలు వార్డుల్లో ఇంటి ఇంటికి తిరిగి



బీజేపీ ఓటు వేయాలని ప్రచారం చేశారు.మహిళ సంక్షేమ కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు.ఓబీసీలకు కేంద్రంలో నేషనల్ బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కలిపించారన్నారు.కేంద్ర మంత్రి వర్గంలో 27 మంది ఓబీసీలను మంత్రులను చేసిన ఘనత బీజేపీదేనని అన్నారు. భేటి పడవో భేటి బచావో నినాదం చాలా గొప్పదన్నారు.ముద్ర లోన్ ద్వారా 90 శాతం మహిళలకు 10 వేల నుండి 10 లక్షల వరకు మోదీ గ్యారెంటీ గా అందుతున్నాయని తెలిపారు.ఈ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ బొమ్మగాని రాజమణి,పట్టణ అధ్యక్షురాలు బొడ్డు సుజాత, బోడ రాధ, వసంత, అంబిక తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి అభిషేకం

# నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 23,00,746.

# బాధిత కుటుంబాలను

# పరామర్శించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో మంగళవారం అచ్చిని రాములు అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన గవ్వల బాలయ్య అనారోగ్యంతో మృతిచెందగా అతని మృతదేహం వద్ద నివాళులర్పించి తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. రాజపేట మండలం నేమిల గ్రామానికి చెందిన గవ్వల భాను ఆకస్మిక మృతితో అతని మృతదేహం వద్ద నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లోకి భారిగా చేరికలు

## – ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి

## రోజు రోజుకు పెరుగుతున్న వలసల పర్వం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రావీగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ



వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు సైనికుల పనిచేస్తామన్నారు. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రావిగూడెం తాజా మాజీ ఉపస ర్పంచ్ గుర్రం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల స్వామి యాదవ్, బూత్ కమిటీ అధ్యక్షులు ఉడత శ్రావణ్ కుమార్, వెంకటేష్, వరికుప్పాల వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ ఉడుత శ్రీశైలం, గుర్రం కృష్ణ, గుర్రం రాజు,గుర్రం లక్షమయ్య, వెంకటయ్య ఏంపల్ల శంకర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జక్కలివారి గూడెం తాజ మాజీ సర్పంచ్ జక్కల శీను యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు లింగస్వామి పాల్గొన్నారు.

# వీరాంజనేయ

# స్వామి వారికి ఆకు పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టనము లోని అతి పురాతనమైన ప్రాచీనత సంతరించుకున్న అశ్వద్ధ రావివృక్షం కింద కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం కు మంగళవారం నాడు ఆంజనేయ స్వామికి విశేషంగా నాగవల్లి దళార్చనలు ఆకు పూజలు, అభిషేకాలు, ఆలయ అర్చకులు నిర్వహిం చారు. అభిషేక పూజలో భక్తులు, స్థానికులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

# గిరిజన మోర్చా సమ్మేళనంలో

# నల్గొండ ఎంపి అభ్యర్థి సైదిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన గిరిజన మోర్చా సమ్మేళనంలో పాల్గొన్న నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే గిరిజనులను మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి పార్టీది అని తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు మోసం చేసిందని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ అంటే స్కాంల పార్టీ అని అన్నారు. జానారెడ్డి కుటుంబంలో వాళ్లే రాజకీయాలు తప్ప వేరే వాళ్ళు రాజకీయాలు చేసే పరిస్థితి లేదు ఒక కొడుకు ఎమ్మెల్యే ఒక కొడుకు ఎంపీగా పోటీగా చేస్తుండు వాళ్లకి వారసత్వ రాజకీయాలు తప్ప ప్రజలపై ప్రేమ లేదని తెలియజేశారు. నల్లగొండ లోనే వారసత్వ రాజకీయాలు ఎక్కువగా ఉన్నాయని కోమటిరెడ్డి బ్రదర్స్ ఉత్తమ్ కుటుంబాలు వాళ్లకు పదవుల మీద తప్ప ప్రజల మీద ఏమాత్రం ప్రేమ లేదని తెలియజేశారు కావున ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధిని చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, సూర్యాపేట అధ్యక్షులు భాగ్య రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి, డాక్టర్ రవి నాయక్, హుజూర్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా శ్రీలత రెడ్డి, నల్లగొండ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు బాలాజీ నాయక్, నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థుల ప్రభంజనం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వరనగర్ విద్యార్థులు నేడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో సురిగి. సింధు 9.8, హర్షిత 9.8, నాగేశ్వరి 9.7 పాయింట్స్ పొంది అత్యుత్తమ ప్రతిభని కనబరిచి మంచి మార్కులు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్.అడపాల వాణి, ఉపాధ్యాయులు అన్వర్, సుధీర్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. 74 విద్యార్థులు పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత అయినట్టు ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్.వాణి తెలిపారు.





**కోదాడ :** గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షా ఫలితాల్లో పదికి పది పాయింట్లు సాధించినట్లు హెచ్ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. జి సమంత, కె కల్పనలు పదికి పది గ్రేడ్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందినప్పటికీ చదువులో రాణించడం సంతోషకరం అన్నారు. కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

**యాదగిరిగుట్ట :** ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించారు.




యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు. శ్రీ గౌతమ్ హైస్కూల్‌లో విద్యను అభ్యసించిన మచ్చ అక్షయ 9.8, గుడాల సిరివల్లి 9.7, భుపెల్లి అక్షిత 9.7లు పొందారు. అలాగే 10వ తరగతిలో 100 శాతం ఫలితాలను జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ డా.మిర్యాల దుర్గాప్రసాద్ తెలిపారు. ఐఐటి, నీట్ ఫౌండేషన్ తరగతులను సైతం తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వీరిని పాఠశాల కరెస్పాండంట్ డా. మిర్యాల దుర్గాప్రసాద్ అభినందించారు. మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

**నల్గొండ టౌన్ :** నల్లగొండ ఆల్ఫా పబ్లిక్ స్కూల్ రామగిరి పదో తరగతిలో




ప్రభంజనం సృష్టించారు . ఎస్ వైష్ణవి 10/10.పి శివాని 10 /10. ఎస్.కె అబ్దుల్ ముజాహిద్ 10 /10.పి.సౌమ్యశ్రీ 9.3,ఎం కీర్తన 9.3, జి. శివ రామ్ చరణ్ 9.3, ఎన్ పల్లవి 9.3 మార్పులు సాధించారు. ప్రతిపగలరు ప్రతిభ కనబడుతున్న విద్యార్థులను అల్ప స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. నరసింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నజీమ్ మేడం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఎస్సి ఫలితాలలో నల్గొండ పట్టణంలోని ప్రేరణ స్కూల్ ఒక నూతన సృష్టించి స్టేట్ ఫస్ట్ సెకండ్ థర్డ్ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ఫస్ట్ 10 జిపిఏ, వి భవ్య శ్రీ,2 సెకండ్ ర్యాంక్ 9.8, రిత్విక్ రెడ్డి, ఆకాంక్ష,నందిని,3 స్టేట్ థర్డ్ రాడు 9.7 జిపిఏ 13 సాధించారు. అరెనా స్కూల్ విద్యార్థులు 51 మంది 9 పైకి జిపిఎస్ సాధించి అత్యధిక అత్యధికమైన ఫలితాలు సాధించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ ఏ విష్ణువర్ధన్ రెడ్డి అభినందించే శుభాకాంక్షలు తెలిపారు.

**మునుగోడు :** మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో 10 వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం ప్రకటించిన 10 వ తరగతి ఫలితాలలో మునుగోడు మండలం నుండి ఉత్తమ పలితాలు సాధించారు. బీసీ గురుకులం నుండి 10/10 గ్రేడ్ సాధించిన వారిలో కుందూరు శ్రీనిధి, సిలువేరు నివేదిత, చెరుపల్లి ప్రణతి ఉన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ ప్రైవేట్ పాఠశాల నుండి మేడి పవిత్ర 9.8 గ్రేడ్ సాధించిన వారిలో ఉన్నారు. 9.7 గ్రేడ్ సాధించిన వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివేల నుండి జి.స్పందన, యశ్వంత్, నానిలు ఉండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి నుండి భార్గవిలు ఉన్నారు. ఈ సందర్భంగా మండల వాసులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 95.26 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రైవేటు పాఠశాలలో 95.96% శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ పలితాలు సాధించిన ప్రభుత్వం మరియు ప్రైవేటు పాఠశాల యజమాన్యాలను మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ అభినందించారు.



**తుంగతుర్తి :** పదవ తరగతి ఫలితాల్లో తుంగతుర్తి మండలంలో 97.2% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 514 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఏ సాయికుమార్. రామావత్ చంటి పది జీపీఏ సాధించారని తెలిపారు. వెంపటి పాఠశాలకు చెందిన గుండె గాని ఉదయిని 9.8. మేరీ మదర్ పాఠశాలకు చెందిన గుండగాని సాత్విక్ 9.8 ఆర్ పి ఆర్ పి పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9.7 మైనార్టీ పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి 9.7 జిపిఎస్ సాధించారని తెలిపారు. అదేవిధంగా శ్రీ విద్యా భారతి పాఠశాలకు చెందిన ఎల్ గీతిక 9.5 రామడుగు శ్రీ నిషిత 9.3 శీలం ప్రసన్న 9.2 జిపిఎస్ సాధించారని తెలిపారు మొత్తం 17 పాఠశాలలో 11 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించారాని తెలిపారు. ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.






**చింతపల్లి :** మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో శాంతినికేతన్ హై స్కూల్ మాల్ పట్టణం, చింతపల్లి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గర్విస్తున్నాము అని ,36విద్యార్థులకు గాను 36 మంది పాస్ మరియు ఇద్దరు 10కి 10జిపిఏ సాధించి శాంతినికేతన్ పాఠశాల ప్రభంజనం సాధించడం సంతోషకరం. శాంతినికేతన్ హైస్కూల్ మీద నమ్మకంతో మాతో నడుస్తున్న తల్లితండ్రులకు, పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బోదాసు.శ్రీనివాస్ తెలిపారు. కుమార్. వికాస్ పటేల్ 10.10, కనిగిరి జశ్విత 10 బై 10. ఇద్దరు విద్యార్థులకు పాఠశాల యజమాన్యం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**చింతపల్లి :** మాల్ పట్టణంలో 10వ తరగతి ఫలితాలలో తిరుగు లేని ఆధిక్యత





100% సాధించిన ఏకైక విద్యాసంస్థ రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అని స్కూల్ డైరెక్టర్. కాజ నవాజ్ ,ప్రిన్సిపాల్ వీరేశం అన్నారు. 17 మంది విద్యార్థులకు 17 మంది 100% ఉత్తీర్ణత అయినట్టు వారు తెలిపారు. ఎన్.శిరీష 9.8, బాధపెల్లి .శివ 9.7, చందా. అక్షర 9.7. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించి, బొకే అందజేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బంది చెక్కల.శంకర్, బి.సత్యనారాయణ, యాదయ్య, కలమ్మ తదితరులు ఉన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పురపాలక పరిధిలోని కృష్ణవేణి హైస్కూల్ 2024




ఫలితాలలో మరోసారి విజయదుందుభి మోగించింది మంగళవారం 10వ తరగతి ఫలితాలు వెలుబడడంతో కృష్ణవేణి హై స్కూల్ కు చెందిన %ూాజ% - 2024 ఫలితాలలో ఇద్దరు వనం తన్విజ, ఎలమోని ఆమత్రలు 10/10 జి పి ఎ సాధించారు, యం.అనూష, ఎ.భవ్య శ్రీ, టీ.లాస్య శ్రీ కె.చందన,9.8 జిపిఏ సాధించగా 96 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాలగా కృష్ణవేణి హై స్కూల్ నిలవడంతో ఈ సందర్భంగా విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల డైరెక్టర్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో మరెన్నో విజయాలను ఈ విద్యార్థులు సాధించాలని అన్నారు. . ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ వి. రమేష్, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు మరో



మారు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, శాదం అనన్య రెడ్డి 10 జి పి ఏ పాయింట్లు సాధించగా, బండపల్లి హారిక,కొమ్మ గౌతమి,ఆకుల వైష్ణవి,నోముల శ్రీనిధి,భయ్యా లక్ష్మీ ప్రసన్నలు 9.8 జీపీఏ పాయింట్లు సాధించారు.కాగా 82% మంది విద్యార్థులు 9.3 జిపిఏ పాయింట్లకు పైగా మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం నుండి విద్యార్థులకు పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహిస్తూ ఆయా సబ్జెక్టులలో 100% పాయింట్లు సాధించేలా తర్ఫీదు ఇవ్వడంతోనే గత 23 సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు వారు తెలిపారు.10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయల పారితోషికాన్ని పాఠశాల తరఫున అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,బెల్లంకొండ రమేష్,మొహమ్మద్ మథిన్, వీరన్న,యశ్వంత్,రాజేశ్వరి, మౌనిక,శ్రీలత,నవ్య, సునీత,యాశ్మీన్ తదితరులు అభినందించారు.



**పెన్‌పహాడ్ :** మంగళవారం విడుదల చేసిన పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్దులు ప్రతిభ చూపించారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం బీసీ గురుకుల పాఠశాల దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తుండగా మేకల అంజలి, జ్యోతి లు పదికి పది(10/10) పాయింట్లు సాధించగా, మోడల్ స్కూల్ కి చెందిన ధరావత్ తన్వి 9.8 పాయింట్లు, పెన్ పహాడ్, అన్నారం ఎన్ పాఠశాలలకు చెందిన బి మనీష, టీ మహేష్ లు 9.7 పాయింట్లు సాధించారని మండల విద్యాధికారి ఎన్ రవి తెలిపారు. ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మండల వ్యాప్తంగా ఉన్న 11 పాఠశాలలో మూడు పాఠశాలలు మినహా ఎనిమిది పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పదికి పది సాధించడంతో అంజలి, జ్యోతి ల కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరిశాయి.

సూర్య



# నిస్వార్థ ప్రజా నాయకుడు ఎండీ జాహంగిర్‌ను గెలిపించాలి

## ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

### సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిస్వార్థంగా, నిరంతరం పనిచేస్తున్న, ఎండీ జాహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై, పార్టీలకు అతీతంగా ఓటు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని, సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ పురపాలక పరిధి 9 10 11 వార్డులలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎండి జహంగీర్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ముప్పైఐదు సంవత్స రాలుగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సాగునీరు, త్రాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం పై పూర్తి అవగాహన కలిగిన, ప్రజల నాయకుడు ఎండి జహంగీర్ అని అన్నారు. నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ, ప్రజా పోరాటాలే దిన చర్యగా, నిరంతరం ప్రజలలో ఉంటూ, ప్రజల అభిమానాన్ని చొరగొన్న నాయకుడు జాహంగిర్ అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటి కైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చెయ్యాలని లేని పక్షంలో, భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువా దాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండీ జాహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, రాజాకీయాలకు అతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నందిపాటి మనోహర్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, నెలికంటి నరసింహ, బొడ్డు రాజు, కలకుంట్ల శివకుమార్, గుణేమోని రాములు, గోశిక స్వామి, చింతకింది పాండు, బొమ్మకంటి కృష్ణ, పల్చం ఉత్తరయ్య, దేవరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల భారీ మెజార్టీతో గెలుపు తథ్యం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు తథ్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళ వారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సూర్యదిన పత్రికతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి కాకముందే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 5 గ్యారంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు.ప్రజా సంక్షేమం కోసం ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఎంతో మంది పేద మహిళలకు మేలు చేసిందని అన్నారు.అదేవిధంగా ఉచిత కరెంట్,500కే వంట గ్యాస్ సిలిండర్ అందజేసి పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీని పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌కే ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలను,బీఆర్ఎస్,బీజేపీలు మోసం చేశాయని అన్నారు.ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని తెలిపారు.రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు.ఎన్ఎస్‌యూఐ నాయకుని నుండి ఎంపీ వరకు కష్టపడి ఎదిగిన చామల కిరణ్‌కుమార్ రెడ్డితోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు.దేశం బాగుపడాలంటే బడుగుబలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీ ప్రధానిగా ఉండాలని అన్నారు.నియోజకవర్గం నుండి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త,నాయకులు సమిష్టిగా కృషి చేసి చాలమ కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన

## ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. పట్టణంలోని పెరిక భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతో సెక్యులర్ పాలన సాధ్య మన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, పాయిలి కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, బి అశోక్, కౌన్సిలర్ టి.సుశీల రాజు, గుండు అనురాధ, బుడిగం నరేష్, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ముత్తినేని వీరయ్య, కందుల కోటేశ్వరరావులకు ఘన సన్మానం





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య, కోదాడ మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులను పెరిక సంఘం ఆధ్వర్యంలో పెరిక హాస్టల్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర నాయకులు, దొంగరి వెంకటేశ్వర్లు, రామినేని శ్రీనివాసరావులు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, పాయిలి కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, బి అశోక్, కౌన్సిలర్ టి సుశీల రాజు, గుండు అనురాధ, బుడిగం నరేష్, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ అభివృద్ధిలో సాయి బాబా సేవలు అభినందనీయం

### చైర్మన్ కొల్లు రామారావు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : పిఏసిఎస్ అభివృద్ధిలో సాయి బాబా సేవలు అభినందనీ యమని నడిగూడేం పిఏసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు అన్నారు. మంగళవారం నడిగూడేం పిఏసిఎస్ లో ఉద్యోగిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన సాయి బాబా అభినందన శభ లో ఆయన మాట్లాడారు.సాయిబాబ తన సర్వీసులొఎవరిని నొప్పించకుండా చిత్త శుద్ధి తో ఉద్యోగ భాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చు కున్నారన్నారు. ఈ సంధర్భంగా సాయిబాబాను పూలమాలలు శాలువాలతో సాయి బాబాను ఘనంగా సన్మానించారు.అనంతరం సాయి బాబా మాట్లాడుతు తనను సన్మానించిన పాలక వర్గం, సిబ్బందికి పాత్రికేయులకు,పలు పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రాములు, పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వల్ల పురెడ్డి సురేందర్ రెడ్డి, కిన్నెర నాగయ్య,ప్రెస్‌క్లబ్‌అధ్యక్షులు శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

### నల్గొండ బీజేపీ పార్లమెంటు అభ్యర్ధి సైదిరెడ్డి

మునగాల,మేజర్‌న్యూస్:కేంద్రం లో మళ్లీ బీజేపీ దే అధికారం అని నల్గొండ బీజేపీ పార్లమెంటు అభ్యర్ధి సైది రెడ్డి అన్నారు.సోమవారం మునగాల మండల కేంద్రం లో రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజీ యాదవ్ ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రచారం,ర్యాలీ లొ మాట్లాడారు.మోడి తోనే దేశానికి గుర్తింపు వచ్చిందన్నారు.కేంద్ర సంక్షేమ పథకాలు ప్రచారం చేసి గెలిపించాలన్నారు.ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణప్రసాద్,సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య,నూనె సులొచన,కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్‌లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### ఆర్డిఓ సూర్య నారాయణ

నడిగూడేం, మేజర్‌న్యూస్ : పోలింగ్ కేంద్రాల్లొఓటర్‌లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలనిఆర్డిఓసూర్య నారాయణ అన్నారు. మంగళవారంమండల కేంద్రం లోని 287,288,289 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్, మంచినీరు, ర్యాంపు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిసిల్దార్ హేమామాలిని, ఎంపిడిఓ ఇమాం,ఎంపిఈఓ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామిక శక్తులను గెలిపించండి

### – సిపిఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మం డల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనం గా నిర్వహించాలని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక బా రాలు మోపిందని విమర్శించారు. కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు.